కథానిక

# 'ఐరన్ బెర్తు'

రచన :
కవికొండల వెంకటరావు

మొదటి తరగతి టిక్కెట్టు కొనుక్కొని బెర్తు అనే మెత్తను ప్రత్యేకించుకున్నా, యీ రోజుల్లో లాభం లేదు అంతా 'ఎమెర్జెన్సీ'కు లోబడే అని ముందు చూపున తాపీగా 'ఇంటర్' తీసికొని అక్కడకూడా జాగానైజీ అనిపించుకొని మూడో తరగతి పెట్టె దగ్గఱ కొచ్చి—ఇంటర్ తీసికొన్నా చోటు లేదండీ! కాస్త ధర్డు క్లాసులోనైనా ఎక్కనివ్వండి! చోటెట్టండి — అంటూ ఎక్కాడు ఏలాగో వోలాగు, ఆశీర్వాదన్.

రైల్లో దీపాల్లేవు. రాత్రి పదిగంటలు. చీకటి కూడాను. స్టేషన్ షవర్ పేట. ఆశీర్వాదన్ లోపల కెక్కి తలుపు మళ్ళీ వేసేసే అంతలో ఇద్దఱు వ్యక్తులు చెక్కలెక్కి గజాలట్టుకుని "తలుపెయ్యకండీ!" అని అంటూ వుంటే, కింది గట్టుమీద నిలబడి మఱొకడు "బాబా! అమ్మా! గజాలు వదలమాకండి. గార్డు పచ్చ లాంతరు సూపించేశాడు! చచ్చిపోతారు సుమా గజాలు వదలమాకండి! భద్రం!" అని హెచ్చరిస్తున్నాడు. ఆశీర్వాదన్ "పెట్టెలో చోటులేదు ఎలా లోపలకు వస్తావు?" అన్నాడు. అవతల వాడు "ఏలాగో వస్తాను. రాకపోతే చస్తాననుకున్నావా? నాతో ఆడమనిషి కూడా వుంది. తలుపు బార్లా తియ్యి తలుపు దగ్గఱితే!" అన్నాడు. బండికి బాగా పాత వాడు "అరె! అక్కడ తుపాకులు లోడ్ చేసి వున్నాయి!—పేలాయి అంటే పెటీగిట్టి చెక్కల్ ముక్కల్ చూస్కో— తలుపు బారుచేసివా జోడు గుళ్ళ బారుకాపడద్ది! అన్నాడు ఆశీర్వాదాన్ని ప్లాట్ ఫారమ్ మీదికి తోసినట్టు తోస్తూ.

రైలు కూసింది, కదిలింది. ఎక్కే యిద్దఱూ "హేరామ్! దిగేదానికి లేదు. హెక్కేదానికి లేదు. బతికేదానికి లేదు. సచ్చేదానికి లేదు." అని స్వగతం కావించుకు దానివల్ల కొంత బలం కలిగించుకొని ఒక్క నెట్టు గట్టిగా తలుపు కిచ్చి "తుండు తుపాకీ ధూ తేరి! లోడ్ గీడ్ హౌవడ్ కీ హడ్డు" అంటూ చొరబడి "హోహో! అంతా చీకటి! వెలుగైనె" అని అనుకో సాగారు. మిగతా ప్రయాణీకులు చాలామంది నిద్రలోనైనా వున్నారు! నిద్రకు నటిస్తూనైనా వున్నారు. ఏమైనా జరిగే భాగోతం చూస్తూ వున్నారనడానికి వీల్లేదు.

ఆశీర్వాదన్ క్రొత్తవాళ్ళ చొరవకు ఆశ్చర్యపోతూ ఓసారి చీకట్లో చిఱుతపులిలా గుడ్లెఱ్ఱజేసికొని, రైలు వేగిరించిన కొద్దీ మఱి చేసేది లేక లేడిపిల్లలా ఓ మూలకు వొదుకున్నాడు.

ఎక్కిన క్రొత్తవాళ్ళల్లో మగవాడు ఇంకా దబాయింపుగా ఆ బండీ తడుముతూ ఓ ఇనుప స్తంభం పట్టుకొని— "ఇలా రా" అంటూ, తనతో వున్న ఆడదాన్ని పిలిచి ఈ స్తంభం అసరాని పై కెక్కి ఆ ఇనుప తొట్టెలో తొంగుడు. మళ్ళీ పట్నంలోనే లెగడం. నానిక్కడ కునుకోతా" నన్నాడు.


ఆంధ్ర మహిళలకు ఉగాది కానుక

ఆంధ్ర స్త్రీల నూతన సంవత్సర ప్రచురణ, విజయనగరం రాణీ, దుర్గాబాయి, ఎల్లెన్ శర్మ సతీమణి, సర్ సి. ఆర్. రెడ్డి, సర్ రాధాకృష్ణన్, విశ్వేశ్వరరావు మొదలయిన వారి రచనలు గలవు.

ఆంధ్ర మహిళా సభ, మైలాపూరు

# చమరియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు వారు

ఈ క్రొత్త సంవత్సరంలో మీరంతా సుఖప్రదంగానూ, అభివృద్ధికరంగానూ వుండాలని అభిలషిస్తూ

బాక్సు ఆఫీసు విజయం పొందే
చిత్రాన్నిగురించి ప్రకటిస్తున్నారు



## కే. వి. యల్. వసంతా

మదనకామరాజన్, రంభాస్ లవ్
భూలోకరంభ
మొదలయిన చిత్రాలలో నటించిన
ఆకర్షణీయమయిన చిన్నది
మోడరన్ థియేటర్సు వారి

## "రాజరాజేశ్వరి"లో

అత్యద్భుతంగా నటిస్తూంది

# రాజరాజేశ్వరి

గొప్ప జానపదగాథ

ఇతర నటీనటులు

సెరుకులతూర్ సామా,
హొన్నప్ప భాగవతర్
యు. ఆర్. జీవరత్నం

మరవడానికి వీలులేని హాస్యనటీనటులు

యన్: యస్: కృష్ణన్
టి: ఏ: మధురం

హక్కుదారులు:

## చమరియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు

బెజవాడ — సికింద్రాబాద్ — గుంటకల్

ఆడది చటుచటా పై కెక్కి పోయింది. ఆడదాని కేదో అందిస్తూ మగవాడు "జాగ్రత్త" అన్నాడు.

ఎవడో మరో ప్రయాణీకుడు సగం నిద్రగా లేచి "మీరు దొమ్మరి వాళ్ళా? దొంగలా?" అని అడిగాడు.

"ఒలేవు! ఎవరమో తెలియజెప్పే! మన రిజర్వులో మనం వున్నా పంతులుగారికి ఆగ్రహం మెండుగా వుంది!" అన్నాడు సరిక్రొత్తగా రైలెక్కిన మగవాడు. అంతకంటె సరిక్రొత్తగా రైలెక్కిన ఆడది అప్పటికప్పుడు ఇనపతొట్టిలో పక్క పఱచుకుని పండుకొని తనమీదనో చంటిపిల్లవాణ్ణి పడేసుకొని పాలిచ్చుకుంటూ వాణ్ణి వో సుతారపు గిల్లు గిల్లింది. ఆ చంటిపిల్లవాడు "కేరు" మంటూ "భారు" మంటూ ఏడవసాగాడు. బండి యావన్మందీ మేలు కొక్కచుని ఓ ఇరవై అగ్గిపుల్లలు వెలిగించి పసికూనను చూస్తూ "ఈ తొట్టిలో పుట్ట లేదు కదా ఇప్పుడు! ఇక్కడే జన్మించలేదు కదా!" అంటూ నివ్వెరపోయేరు.

తల్లి అంటుంది "లేదు! లేదు! ఎప్పుడూ మాతోటే వుంటాడు వీడు! వీడు.మాదొర!"— తండ్రి అంటాడు. "మా దొరగారు హౌరా నుంచి కేటాయించుకున్న స్థలం ఇది!" అంటూ ఆ ఇనుప తొట్టిమీద అనునయపు లయగా ఓ గుద్దు గుద్దాడు.

ఎక్కడున్నాడో ఆదాకా — ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అతి సర్ప్రైజుగా బండిలో వెలిసి టార్చి వేశాడు.

తల్లిదండ్రుల కిద్దఱకూ మొగాల్లో నెత్తురు చుక్క లేదు — టిక్కెట్టెక్క డడుగుతాడో ఆ ఉద్యోగస్థుడు అని—, కాని చంటివాడు ఊఁ! ఒకటే చిరునవ్వు బండిలో ఉన్న అందరికీ సరిపడ్డ ప్యాసు తన దగ్గఱున్నట్టుగా. ఊఁ! ఒకటే చిరునవ్వు!

ఆశీర్వాదన్ తన మూలనుంచి "చిరాయుష్మాన్ భవ!" అన్నాడు. సిపాయి చేయి తుపాకి మీట నుండి అలా దానంతటదే జారిపోయింది!


ON GOVERNMENT & RAILWAY LISTS.




సమస్తమయిన ఇనుము ఉక్కు సామానులు, ఇత్తడి రాగి సీసము, టిన్‌షీట్లు, కడ్డీలు, తీగలు మొదలగునవి, అన్నిరకముల పెయింట్లు, పౌడర్లు, ఆయిల్సు మున్నగునవి, లూజ్ పైపులు, ఆర్మర్లు, సాదా, రబ్బరైజ్డు వగయిరాలు, వైర్‌నెట్టింగులు, వైర్‌గేజిలు, వైర్ తాళ్లు, మరమేకులు, రివెట్లు, బోల్టులు, నట్లు, కేమొఫ్లాజి సామగ్రులు, తదితర ఇంజనీరింగు మిల్లు స్టోరు పరికరాలు — అతి చవుక ధరలకు సప్లయిచేయగలము.

ఒకసారి చూచిన మీకే తెలియగలదు. కావలసినవాటికి వ్రాయండి.

ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరుపవలెను.

# ది మద్రాసు మెటల్సు మార్టు

1-82, టంకసాల వీధి
పి: టి: మద్రాసు